క్లుప్తంగా

ఆస్తి పన్ను వసూలుకు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు

మిర్యాలగూడ టౌన్ : ఆస్తి పన్నులపై 90శాతం వడ్డీ రాయితీ ఈనెల 31తో ముగుస్తున్నందున ఆది, సోమవారాల్లో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 30న ఉగాది పర్వదినం కాగా 31వ తేదిన రంజాన్ పండుగ ఉందని, కార్యాలయాలకు సెలవు అయినప్పటికీ ఈ రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన కౌంటర్లల్లో ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆస్తి పన్నులు, ఆస్తీ పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ బిల్లులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

డిండి తైబజార్ వేలం రూ. 1.20 లక్షలు

డిండి : మండల కేంద్రానికి సంబంధించిన తైబజార్ వేలం పాటను శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించగా డిండి పట్టణానికి చెందిన నల్లగంతుల పురుషోత్తం రూ. 1.20 లక్షలకు దక్కించుకున్నాడని గ్రామకార్యదర్శి జంగయ్య తెలిపారు. ఈ వేలం పాటలో నలుగురు వ్యక్తులు పాల్గొన్నారని తెలిపారు.

పర్వతాచారి మృతి పార్టీకి తీరని లోటు

డిండి : మండల పరిధిలోని రహమంతాపూర్ గ్రామానికి చెందిన సీపీఐ కార్యకర్త ఇడకుడ పర్వతాచారి మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటరమణ అన్నారు. శనివారం పర్వతాచారి మృతదేహానికి పార్టీ కండువా కప్పి పూల మాల వేసి జోహర్లు అర్పించారు. ఆయన వెంట రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ. మైనోద్దిన్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి కనకాచారి, సహాయ కార్యదర్శి శైలేష్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా భారత్

మిర్యాలగూడ టౌన్ : భారత దేశం ప్రపంచ దేశాలకు మార్గదర్శనం చేసిందని, అందరికీ సంఖ్యాశాస్త్రం, గణితం, ఖగోళ నేర్పి విశ్వగురువగా నిలిచిందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్‌జీ కిరాణ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మురళి అన్నారు. . శనివారం పట్టణంలోని విద్యానగర్‌లో మాధవ స్మారక సమితి భవనంలో ఉగాది సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది ఉత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, డాక్టర్ శ్రీనివాస్‌రావు, మంత్రి ప్రగడ శ్రీధర్‌జీ, సత్యం, శ్రీనివాస్‌రావు, జనార్ధన్, నాగరాజు, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, సుధాకర్, కరుణాకర్, ప్రీతంరాజు, కుమార్‌రాజా, యామిని వెంకటేశ్వర్లు, మోహన్‌శర్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ సిల్వర్ జూబ్లీ వేడుకలు



సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

మిర్యాలగూడ అర్బన్ : ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఏర్పడి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం మిర్యాలగూడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ జి.మురళికృష్ణ మాట్లాడుతూ.. లైఫ్ ఇన్సూరెన్స్‌లో చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అన్ని రకాల పాలసీలు అందుబాటులో ఉన్నాయని, లైఫ్ ఇన్సూరెన్స్ వలన కుటుంబాలకు రక్షణగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు వాస సంపత్, వేణు, గోవర్ధన్‌రెడ్డి, అనిల్‌కుమార్, దశరథ్, పులి రాము, ఉపెందర్, శ్రీనివాసరావు, ఇంద్రారెడ్డి, ప్రభాకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనాలు పెంపు!

- ఏడు రూపాయలు పెంచిన కేంద్ర ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న కూలీలు
- ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి కొత్త వేతనాలు



ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఉపాధిహామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చే తీపి కబురు ఇచ్చింది. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో రోజు వారి వేతనాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పెరిగిన కూలీ రేట్లు ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. మండలంలో మొత్తం 34 గ్రామ పంచాయతీల్లో 32,895 జాబ్‌కార్డులు ఉండగా, 13,327 మంది కూలీలు ఉన్నారు. ఉపాధిహామీ కూలీ రేట్లు ప్రభుత్వం పెంచడంతో మండలంలో పనిచేస్తున్న సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది వేయిల మందికి ప్రయోజనం చేకూరనుంది. ప్రస్తుతం మండలంలో ఉపాధిహామీ పనులకు కూలీలు ఇప్పుడిప్పుడే బాటపడుతున్నారు. వ్యవసాయ పనులు కూడా చివరి దశకు చేరుకోవడంతో రానున్న పది రోజుల్లో ఉపాధిహామీ పనికి హాజరయ్యే కూలీల సంఖ్య పెరగనుందని అధికారులు పేర్కొంటున్నారు.

రూ. 300 నుంచి 307 కు

ఉపాధిహామీ పనిలో భాగంగా ప్రస్తుతం ఫీడర్ చానల్, హరితహారంలో మొక్కల సంరక్షణ, చేపల చెరువులు, చెరువుల్లో పూడికతీత, వర్షపు నీరు వడిసి పట్టేల గుంతల తవ్వకం వంటి పనులు చేపడుతున్నారు. ఉపాధిహామీ పనులకు హాజరయ్యే కూలీ నిర్ణీత సమయంలో పనిచేసేవారికి రోజుకు రూ. 300 ఉండగా తాజాగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం రోజుకు ఏడు రూపాయలు పెంచడంతో రూ. 300 నుంచి రూ. 307 చెల్లించనున్నారు. దీంతో కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



ప్రస్తుతం ఉన్న కూలీ కంటే కేంద్ర ప్రభుత్వం ఏడు రూపాయలు పెంచింది. ఉపాధిహామీ కూలీలకు ఇది ఊరటనిచ్చే అంశం. కూలీలు నిర్ణీత సమయంలో పనికి వచ్చినట్లయితే పూర్తి కూలి వచ్చే అవకాశం ఉంటుంది. ఉపాధిహామీ కూలీలందరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– శ్రీనయ్య, ఏపీఓ, తిరుమలగిరి

పని దినాలు కూడా పెంచాలి



కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామి కూలీలకు ఏడు రూపాయలు పెంచడంతో దాని మొత్తం రూ. 307 ఇవ్వడం సంతోషం. కాని కూలీల పని దినాలు కూడా పెంచాలి. నాటి ప్రభుత్వం పథకం తీసుకువచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు అవే పని దినాలు ఉండటంతో మా లాంటి కొన్ని కుటుంబాలకు ఇబ్బందులు తప్పడం లేదు. వంద రోజుల నుంచి రెండువందల రోజుల వరకు పెంచాలి.

– రమావత్ లాలు నాయక్, సుంకిశాలతండా

ఉగాది కవితలు



ఆరు రుచుల ఉగాది
ఆరు ఋతువుల ఏడాది
ఉగాది పచ్చడి, పచ్చదనం, పంచాంగం
ఇది తెలుగు వారి సంప్రదాయం
తెలుగు సంవత్సర నామం విశ్వావసు
వెలుగు సంతోషాలిస్తుందని విశ్వాసం
విశ్వమంతా ఉండాలి సుభిక్షంగా
బాధలన్నీ పోయి సుఖంగా..

మేకల యాదయ్య మిర్యాలగూడ



శ్రీ విశ్వవసు నామ సంవత్సరం
స్వాగతం ఘన స్వాగతం
పంచభూతాలకు పలకరింపు
పురుడు పోసుకున్న భూతల్లి
ఆవిరిపై ఆకాశంలో వాయువు తాకి
తొలకరి జల్లులతో వాగులు వంకలు
చిగురాకులపై కుహు కుహు
కోయిల గానం తేజస్సు

కోయిల్ కార్ శ్యాంలాల్ అయ్యప్ప నగర్ దేవరకొండ

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయడంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ, ఎస్సారెస్పీ, డిండి ఎత్తిపోతల పథకం, ఇతర సాగునీటి ప్రాజెక్టులకు నిధులు లేక నిలిచిపోయాయని వెంటనే వీటిపై సమీక్షించి నిధులు కేటాయించాలన్నారు. సాగర్ ఎడమకాల్వ పరిధిలోని లిఫ్టుల నిర్వహణ బాధ్యతలు ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలన్నారు. యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్, ఆస్తి పన్ను గడువు పెంచాలని, అడవిదేవులపల్లిలో సత్రశాల బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లయితే వ్యవసాయం, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడంతోపాటు రెండు తెలుగు రాష్ట్రాలకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు వెంకటేశ్వర్లు, రవినాయక్, శశిధర్‌రెడ్డి, బావండ్ల పాండు, లక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ కృషి



ఇఫ్తార్ విందులో పాల్గొని మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని ముస్లింల సంక్షేమానికి ఎంతో పాటుపడ్డారని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. శనివారం పట్టణంలోని చిన్నమసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా వారు పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవంతీపురంలో ముస్లిం కోసం ఆరు ఎకరాలను కేటాయించిందనిషాదీఖానా కోసం రూ.2కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ముస్లింకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జునచారి, మోసిన్‌అలీ, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బాబయ్య, నల్లమోతు సిద్దార్థ, ఇలియాస్, మగ్దూం పాషా, మాజీద్, మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి.హఫీద్‌పాషా, సభ్యులు రహీం, మౌజంఅలీ, సలీం, సమద్, మత పెద్దలు మౌలాన వలీయుల్లా, మౌలానా మగ్దూం, ముఫ్తీ ఇమ్రాన్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉమామహేశ్ యాదవ్

దేవరకొండ : దేవరకొండ మున్సిఫ్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సన్నాయిల ఉమామహేష్ యాదవ్ ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన ఎన్నికల్లో ఆయన అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.ఉపాధ్యక్షుడిగా వస్కుల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి సురేష్, సహాయ కార్యదర్శిగా మట్టిపల్లి యాదయ్య, కోశాధికారిగా సపావత్ శ్రీకాంత్‌తో పాటు మరికొందరిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారిని బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, గౌరీ శంకర్, అంజద్, రమాశంకర్, షౌకత్‌అలీ, ఇంద్రవరప్రసాద్, ఇడెం రామకృష్ణ, చెనగాని అశోక్,కమిటీ సభ్యులు ఎర్ర కృష్ణ,జున్ను ఇద్దయ్య శంకర్, గణేష్, ఇడెం రవి, ముస్తాక్ అహ్మద్, రియాజ్, రమేష్, జగదీశ్వర్, తదితరులున్నారు.



నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులను సన్మానిస్తున్న న్యాయవాదులు

సోలాపూర్ యాత్రకు చింతపల్లి తండావాసులు



యాత్రకు వెళ్లే ముందు చింతపల్లి తండాలో పూజలు చేస్తున్న గిరిజనులు

పెద్దవూర : మండలంలోని చింతపల్లితండాకు చెందిన గిరిజనులు సోలాపూర్ యాత్రకు శనివారం వెళ్లారు. ప్రతి ఐదేళ్లకొకసారి తండాకు చెందిన ప్రతి కుటుంబం నుంచి మహారాష్ట్రలోని సోలాపూర్‌లోని గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించే తుల్జాభవాని(జగదంబ) అమ్మవారిని దర్శించుకోవడం పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తున్నట్లు తండావాసులు పేర్కొన్నారు. శనివారం గిరిజన సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించి సోలాపూర్ యాత్రకు బయలుదేరి వెళ్లారు. అమ్మవారి దర్శనం అయిన తర్వాత తండాలో ఉగాది సంబరాలు నిర్వహించుకోనున్నారు.

పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు



హాలియా : జెడ్పీహెచ్ఎస్‌లో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ఎంఈఓ కృష్ణమూర్తి

హాలియా : పట్టణంలోని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శనివారం ముందస్తుగా ఉగాది పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉగాది పచ్చడిని తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు చెన్ను వెంకట్‌రెడ్డి, శైలజ, శాబుద్దీన్, నాగేశ్వరరావు, సైదిరెడ్డి, రవీందర్, సైదులు, పార్వతమ్మ, శకుంతల తదితరులు ఉన్నారు.

లిటిల్ ఏంజిల్స్ స్కూల్‌లో..

నిడమనూరు : మండలంలోని లిటిల్ ఏంజిల్స్ పాఠశాలలో ముందస్తుగా ఉగాది సంబరాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పతి పంపాఠశాలలో విద్యాతోపాటు, సంస్కృతి సంప్రదాయాలపై చిన్నారుల్లో మరింతగా అవగాహన కల్పిస్తామని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వివరించారు.

ముగిసిన బార్ అసోసియేషన్ నామినేషన్ల స్వీకరణ



నామినేషన్లు దాఖలు చేస్తున న్యాయవాదులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ శనివారం ముగిసింది. ఈ నామినేషన్ల స్వీకరణ ముగిసే వరకు 28, 29 కలిపి మొత్తం 19నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు ఏచూరి శ్రీనివాస్, ఎం. పవన్‌కుమార్, రెడ్డిపల్లి సైదులు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఏప్రిల్ 1వ తేదిన స్క్రూట్నీ, 2న విత్ డ్రా, 3న పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన ఉంటుందని తెలిపారు. అయితే మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి -2 , ఉపాధ్యక్షులు–2, ప్రధాన కార్యదర్శి పదవికి -3, సంయుక్త కార్యదర్శి–1, గేమ్స్అండ్ కల్చరల్ పదవికి–1, లైబ్రరీ కార్యదర్శి పదవికి– 2, మహిళా రీప్రజెంటివ్‌కి -2లతో పాటు ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా 30 ఏళ్ల అనుభవం–1, 20 ఏళ్ల సినియర్–1. 5 ఏళ్ల సినియర్–4 చొప్పున నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

రౌడీ షీట్ కేసులు తొలగించాలని వినతి

హాలియా : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో మలిదశ ఉద్యమకారులపై అక్రమంగా పెట్టిన రౌడీ షీట్ కేసులను వెంటనే తొలగించాలని మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకట్‌రెడ్డి శనివారం ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులపై అన్యాయంగా రౌడీషీట్ల కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసులతో మా కుటుంబాలు, మా పిల్లల భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. వెంటనే ఈ రౌడీ షీట్ కేసులను తొలంగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మలిదశ ఉద్యమకారులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

మాడుగులపల్లి : రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో మండలంలోని కుక్కడం గ్రామంలోని మసీదులో ముస్లింల ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ పాల్గొని మాట్లాడుతూ రంజాన్ పండుగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

మాడుగులపల్లి : రంజాన్ పండుగ సందర్భంగా మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో ముస్లింకు రంజాన్ తోఫాను బీఆర్ఎస్ నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలుట్ల బాబయ్య, జెట్రిపోతుల రాములుగౌడ్, గడ్డం శ్యాంసుందర్‌రెడ్డి, మౌలాలి, వీరన్న, రవి, సత్తార్, రషీద్, ఖలీల్, సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

డిండి : రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని షాదీఖానాలో ప్రభుత్వం తరుపున శనివారం ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, మైనార్టీ అధ్యక్షుడు ఉమర్, ఖలీం, మున్నా, రజాక్, ఖాదర్, ఖయ్యూం, జవాద్, ఖరీం, రశీద్, బాసీద్, మహిముంద్, జహంగీర్, శైలేష్, లక్ష్మణ్, శ్రీనివాస్‌గౌడ్, సాయికుమార్ పాల్గొన్నారు.



డిండి : ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

త్రిపురారం : రంజాన్ పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం రాత్రి త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి మండల కేంద్రానికి చెందిన ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలను సన్మానించారు. అనంతరం ముస్లింలు అనుముల శ్రీనివాస్ రెడ్డిని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు షేక్ దస్తగిరి, చింతకాల యాదయ్య, మన్సూర్ అలీ, రఫి, నాగుల్ మీరా, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టరు ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఎప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించే ధర్నా పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, అంబేడ్కర్‌యుజవన సంఘం అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, వివిధ సంఘాల నేతలు నాగేశ్వర్‌రావుయాదవ్, దుర్గయ్య, శ్రీనివాపస్, మురళీయాదవ్, శేఖర్, కవిత తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నిడమనూరు : మండలంలోని పలువురుని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి పరామర్శించారు. నిడమనూరు మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యకర్త కుందూరు లక్ష్మారెడ్డి, గుంటిపల్లిలో యాకుబ్ అలీ ఇటీవల మృతిచెందగా వారీ కుటుంబ సభ్యలను పరామర్శించారు. గుంటిపల్లిలో యూత్ కాంగ్రెస్ నాయకుడు నల్లగంతుల చందూ తల్లి ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మాజీ ఎంపీపీ చేకూరి హన్మంతరావును పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ జడ్పీటీసీ సభ్యుడు నందికొండ మట్టారెడ్డి, చిన వీరయ్య, శివమారయ్య, శ్రీను, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి

- ఇద్దరికి తీవ్ర గాయాలు



మృతుడు బాబురావు(ఫైల్)

పెద్దవూర : కారు, బైకు ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈఘటన శనివారం పెద్దవూర మండలంలోని నాగార్జునసాగర్–హైదరాబాద్ రహదారిపై సమ్మక్క– సారక్క సమీపంలోని దయ్యాలగండి పుష్కరఘాట్ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి(సాగర్) మండలం పిల్లిగుండ్లతండాకు చెందిన సఫావత్ బాబురావు(28) తన భార్య సఫావత్ అనితకు వైద్య చికిత్స కోసం తన బావమరిది రమావత్ నరేష్‌తో కలిసి తన ద్విచక్రవాహనంపై నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి శనివారం ఉదయం బయలుదేరారు. ఈ క్రమంలో మండలంలోని నీమానాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని దయ్యాలగండి పుష్కరఘాట్ వద్దకు రాగానే పెద్దవూర వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు వీరి ద్విచక్రవాహనాన్ని ఎదురుగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న సఫావత్ బాబురావు, అనిత, నరేష్‌లు ఎగిరి రోడ్డుపై పడ్డారు. దీంతో సఫావత్ బాబురావు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో సాగర్ కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తీవ్ర గాయాలైన అనిత, రమావత్ నరేష్‌లకు ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమా ర్తె ఉన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

రామగిరి(నల్లగొండ) : అంకితభావంతో పనిచేస్తే ఉద్యోగులకు గుర్తింపు వస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో సీనియర్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎంఏ.మతిన్, సబ్ కోర్టులో పని చేస్తున్న సీహెచ్.మల్లేష్ పదవీ విరమణ సన్మానోత్సవ సభలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాతంగి వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 2వ అదనపు న్యాయమూర్తి రోజారమణి, 4వ అదనపు న్యాయమూర్తి కవిత, సీనియర్ సివిల్ జడ్జీలు తేజ కార్తీక్, దీప్తి తదతరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించాలి

నల్లగొండ టౌన్ : ప్లాట్ల క్రమబద్ధీకరణకు 25 శాతం సబ్సిడీ గడువు పొడిగించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీమ్, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆన్‌లైన్ సాంకేతిక సమస్యల కారణంగా, ఉగాది, రంజాన్ పండుగ నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువు మరో నెల పొడిగించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి మెసేజ్ రాలేదని, కనీసం దాని గురించి తెలుసుకోవడానికి మున్సిపల్ ఆఫీస్‌లో ఎవరూ లేరన్నారు. సమావేశంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్‌రెడ్డి, గాదె నరసింహ, భూతం అరుణ పాల్గొన్నారు.

హోటళ్లలో రాయితీ సిలిండర్లు వాడొద్దు

చింతపల్లి : రాయితీ సిలిండర్లను హోటళ్లలో వాడటం నేరమని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ మాచన రఘునందర్ స్పష్టం చేశారు. శనివారం మాల్‌లో ఓ హోటల్‌లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..ఇళ్లకు సరఫరా చేసే గ్యాస్ సిలిండర్లను కొన్ని ఏజెన్సీలు కాసుల కక్కుర్తితో హోటళ్లకు చేరవేస్తూ దందా చేస్తున్నాయని ఆరోపించారు. డొమెస్టిక్ కస్టమర్లు 2, 3మార్లు బుక్ చేసినా త్వరగా దొరకని గ్యాస్ బండలు హోటళ్లకు మాత్రం వెంటనే చేరుతాయని ఫిర్యాదులు ఉన్నాయన్నారు. హోటళ్లలో 19 కేజీ ల గ్యాస్ సిలిండర్లు వాడాలని రఘునందన్ స్పష్టం చేశారు.

మైనార్టీ యువత దరఖాస్తు చేసుకోవాలి

నల్లగొండ : తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ ముస్లిం మైనార్టీలు, సిక్కులు, పార్సీలు, బౌద్ధులు, జైనులకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి టి.విజయేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గలవారు ఆన్‌లైన్ వెబ్‌సైట్ tgobmmsnew.cgg.gov.inలో దరఖాస్తు చేసి అనంతరం దరఖాస్తును డౌన్‌లోడ్ చేసి అవసరమైన పత్రాలు జతపర్చి ఏప్రిల్ 5వరకు ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో అందజేయాలని కోరారు.

రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లతో పొంచి ఉన్న ప్రమాదం

పెద్దవూర : మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. గ్రామానికి, వ్యవసాయ బోరు బావులకు విద్యుత్ సరఫరా అందించే ట్రాన్స్‌ఫార్మర్లను రహదారుల వెంట ఏర్పాటు చేశారు. కాని చుట్టూ ఎలాంటి రక్షణ ఏర్పాటు చేయలేదు. దీంతో వర్షాకాలంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎర్త్ వైర్లకు షాక్ సర్క్యూట్ అవుతున్నాయి. వీటి సమీపంలోకి వెళ్లిన పశువులు విద్యుదాఘాతానికి గురై మత్యువాత పడుతున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద రక్షణకు కంచెలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



బట్టుగూడెంలో రక్షణ కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు



నాయినివానికుంట తండాలో..



పెద్దగూడెంలో ..



పిన్నవూరలో..